RGI OF NEWSPAPERS IN INDIA PRAVESH, HYDERABAD
NEWS PAPER REPORT
FILE COPY
700759

VISALAANDHRA, VIJAYAWADA PHONE: No 376

అందరికీ నిత్యావసరములు
కామసుధ కస్తూరి మాత్రలు
కరంజ గోధుమ మాత్రలు
పిల్లలకు
జంజర్ జీర్ణకారి
బాలకృష్ణ విరేచన మాత్రలు
సిరి (సాయిరి బిళ్లలు) ఉత్తమమైన కేశముల సంరక్షణకు
సంజీవ/గుడు పంచదార
సాధారణము హెక్టర్లు
మా స్టాకిస్టుగా నుండుటకు మీకిష్టమేనా!

సంపుటి 10] విజయవాడ • 1 నవంబరు 1960 మంగళవారం • సంచిక [215

ఆంధ్రప్రదేశ్ చతుర్థ వార్షికోత్సవ ప్రత్యేక సంచికతోసహా 20 వయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

అశోకా అమ్లా బ్రిలియంటైన్
నల్లని కురులకు
చల్లని గుణమునకు
మరులుగొల్పు
పరిమళమునకు
ప్రసిద్ధి చెందినది
విజయాకెమికల్స్,... మద్రాస్-7.

'అధికార వికేంద్రీకరణకు పంచాయతీ రాజ్యమే ఏకైక మార్గం'

నవంబరు 1న జరుగుతున్న ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ముఖ్యమంత్రి సందేశం

కాంగో:

ఐరాస అధికారులచే రాబర్టు నిర్బంధం

దౌర్జన్యకారులకు ఆయుధాలు సరఫరా చేస్తున్న మరో ముగ్గురు వ్యాపారస్తులతోసహా

లియోపోల్డ్‌విల్లే, అక్టోబరు 30

కాస్సై రాష్ట్రంలో అత్యాచారాలు జరుపుతున్న కటంగా తెగలకు నాయకత్వం వహిస్తున్న బ్రిటను జాతీయుడు క్యాప్టెన్ రాబర్టును, వారికి ఆయుధాలను సరఫరా చేస్తున్న ముగ్గురు బెల్జియం వ్యాపారస్తులను ఐరాస సేనలు నిర్బంధించాయని కాంగోలో ఐరాస సైనిక సలహాదారుడు జనరల్ ఇంద్రజిత్ రాయ్ నేడు తెలియజేశారు.

శ్రీ టి. ఖ్వాస్ రాబర్ట్స్ బ్రిటిష్ సంతతి కాని రొడీషియా సంతతివాడని నిరూపించుకోవచ్చునని అన్నారు. రాబర్టును బెల్జియం వ్యాపారులకు బంధువైన బర్గోలో ఐరాస కస్టడీలో ఉంచినట్లు తెలియజేశారు. దక్షిణ కాస్సై రాష్ట్రంలో అల్లర్లను ఐరాస సేనలు అణచివేస్తున్న సందర్భంలో వారిని కట్టుబట్టలతో పట్టారు.

ఐరాస సేనలలోని సైన్యం సైనికులు కాబట్టు తగ్గుతూలు పురోగమనాన్ని ఆపుచని హెచ్చరించారు వారికి తోడుగా ఘనా గస్తీ సైనికదళం తేలికదళం సైనికదళాలను తీసుకువెళ్ళింది ఎట్టి పరిస్థితులలోనూ కాబట్టి లొంగిపోయాడు.

కజ్రాల గనుల నగరమైన కాస్సాలాబాయ్ పట్టణాలపై 5000 మంది బలాలాబల వారి దాడులన్నీ ఆ విధంగా ఘనా, లైబీరియా సైనికులు నిరోధించారు రాబర్టును అరెస్టుచేసిన మిలిటరీ చుట్టూ సైనికదళాలు కాపలా ఉన్నాయి పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

లెంపుర్లో బలం ప్రదర్శన బలాబా తెగలవారు మూటుకట్టి కలుగుచు సైనికులు గానాయకరాచారి జనరల్ రిత్వి చెప్పారు

కాస్సై రాష్ట్రానికి అధ్యక్షుడవని చెప్పుకొంటున్న కాలోంజీ అనుచరులైన ఈ బలాబాలు మూడు గ్రామాలను తగులబెట్టారు. అనేకమంది మరణానికి కారణమైనారు.

ఒక కాంగోలీ కాథలిక్ పాదరి పురుషులు హత్యచేశారు.

ఈ ప్రాంతంలో అంతర్యుద్ధాన్ని రేపుచున్నట్టి చర్యలను తీసుకొనడానికి ఐరాస కృతనిశ్చయంతో ఉందని జనరల్ రిత్వి అన్నారు.

శాంతియుత సహజీవనం

హంగరీ కమ్యూనిస్టు నాయకుని ఉద్ఘాటన

బుడాపెస్ట్, అక్టోబరు 30

పెట్టుబడిదారీ దేశాలకు, కమ్యూనిస్టుదేశాలకు మధ్య యుద్ధం తప్పనిసరి కాదు అనే భావాన్ని హంగరీ నేడు పునరుద్ఘాటించింది.

హంగరీ కమ్యూనిస్టు పార్టీ పాలిట్‌బ్యూరో సభ్యుడు ఇస్తవాన్ కిస్సాయ ఒక వ్యాసంలో ఇలా వ్రాశారు

"శాంతియుత సహజీవనం మూడవ కాలాలు కాని, సామ్రాజ్యవాదులకు అది ఇష్టంలేదు గనుక, ఈ రెండు విధానాలమధ్య శాంతియుత సహజీవనం సాధ్యంకాదని కొందరు భావించవచ్చు

"కాని, సామ్రాజ్య వాదులు ఏమి కాలాలను తలచుకొంటారో, ఏది అర్థం చేసుకుంటారో, అది అంతర్జాతీయ కర్గ పోరాటాల వాస్తవ పరిస్థితినుండి విడిపోయి వుండరాదు"

ఈ పథకం విఫలమైతే దేశ పురోగతికే ప్రమాదమని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబరు 31

"పంచాయతీ రాజ్యం (ఆంధ్రలో ప్రారంభమై ఒక సంవత్సరం గడచింది. అధికారాన్ని, బాధ్యతలను ప్రజా ప్రతినిధులకు వివిధ స్థాయిలలో దఖలు పరచేందుకు, ఈ అధికార వికేంద్రీకరణ పథకం మనమా మరొక ప్రత్యామ్నాయ మార్గంలేదు. ఈ ఏడాదిలో మనం సాధించిన ఫలితాలు ఈ విషయంలో మన ఆత్మ విశ్వాసాన్ని దృఢతరం చేశాయి. ఈ పథకం విఫలమైతే భారతదేశం పురోగమించజాలదు" అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు నవంబరు 1న ప్రారంభమౌతున్న పంచాయతీ రాజ్య వార్షికోత్సవాలకు ఒక సందేశం ఇస్తూ తెలియజేశారు.

సందేశంలో ఇంకా ఇలా ఉంది

నవమూడు సంవత్సరాల క్రితం భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకొన్నది. స్వాతంత్ర్య పోరాటానికి మహాత్మాగాంధీ నాయకత్వం వహించారు అయితే మన పోరాటం అంతటితో ఆగిపోలేదు. ఎందుకంటే కాంక్షించిన స్వాతంత్ర్యమే మనకు అంతిమ లక్ష్యం కాదు. మన అభివృద్ధికి అవధులు తొలగించడానికి స్వాతంత్ర్యం ఒక సాధనం మాత్రమే

ఈనడమూడు సంవత్సరాల్లో రాష్ట్రాలు ప్రజల అభివృద్ధి సాధించడానికి కాని సాధించిన ఫలితాలు ఇంకా వుంది. ప్రగతి అంతమయిపోలేదు గనుక పోరాటానికి కూడా అంతమనేది లేదు

'మనం నడిచే మార్గంలో విశ్రాంతి స్థలాలేమీ లేవు. మనం నడుస్తూనే కొండలనుండి' అని మన ప్రధాని చెప్పారు.

స్వాతంత్ర్యం గ్రామ సీమల్లో నివసించే ప్రజలకూడా ప్రయోజనకారిగా వుండాలి ప్రతిగ్రామం స్వయం పోషకం కావాలి. గాంధీజీ కలలు గన్నట్లుగానే ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్‌లో నమ్మకముంది అధికార వికేంద్రీకరణ మన ప్రారంభించడంలో ఆంధ్ర ప్రదేశ్ అఖిలభారతదేశంలోనే అగ్రగామిగా నిలిచింది. నిర్మాణ కార్యక్రమం గ్రామ, బ్లాక్, జిల్లాస్థాయిల్లో ప్రజా ప్రతినిధులకు అప్పగింపబడింది

ఈ సంవత్సరం అనుభవంతో అధికార వికేంద్రీకరణమనే మహా ఇంద్రధనుస్సు మార్గంలేదని తేలిపోయింది. ఈ పద్ధతి విఫలమైతే అనుకూల దేశమే మునిగిపోతుంది

ప్రజలంతా కష్టించి పనిచేయాలి తమ కాళ్ళమీద తామనిలబడగలగాలి. జాతి

(మిగతా 2వ పేజీలో)

ఖరీదైన వృద్ధాప్యం

కోవోక్సైన్ ఇంజెక్షన్ల ద్వారా నివారణ

మాస్కో, అక్టోబరు 30

అకాలంగా వృద్ధాప్యంవచ్చిన వారికి కోవోక్సైన్ ఇంజెక్షన్ల ద్వారా తిరిగి యౌవనం కట్టబెట్టగలమని రొడీషియా అన్నా అక్సక్ ఇక్కడ తెలియజేసింది ఈమె ప్రస్తుతం సోవియట్ రష్యాలో పర్యటిస్తున్నది

రొడీషియాలోని వైద్యులు 7 లేదా మందికి పై ఇంజెక్షన్లు ఇచ్చింది. అందరూ తిరిగి యౌవనం పొందారు. రొడీషియా, బల్గేరియా, రష్యా మొదలైన దేశస్థులందరికీ మేము చికిత్స చేస్తున్నాము. అయితే వయః పరిమాణం పెంచుట సాధ్యమేనా అనే విషయం ఇంకా 'పూర్తిగా పరిష్కారం కాలేదు' అని ఆమె తన ప్రకటనలో తెలియజేసింది

ఈ చికిత్స పొందినవారికి మెదడు జ్ఞాపకశక్తి, బలం, సాధారణ ఆరోగ్యం లభించాయని ఆమె తెలియజేసింది

విశాలాంధ్ర సాహిత్యవారం

నేడే ప్రారంభం

వివరాలకు 2వ పేజీ

రష్యాలో ఇండొనీషియా శాంతి సంఘ ప్రతినిధుల పర్యటన

మాస్కో, అక్టోబరు 30

ఇండొనీషియా శాంతి సంఘ ప్రతినిధి వర్గమొకటి సోవియట్ యూనియన్‌లో మూడు వారాలపాటు పర్యటించి రేపు గ్రామీణులతో సమావేశమవుతుందని టాస్ వార్తా సంస్థ తెలుపుతోంది.

ఈ ప్రతినిధి వర్గానికి ఇండొనీషియా కాథలిక్ సంఘ జాతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. హిడోయాట్ నాయకత్వం వహించుతున్నారు. వారు కామ్చట్కా, సోచి మొదలుగాగల ప్రాంతాలను సందర్శించి వచ్చారు.

జపాను బొగ్గుగని ప్రమాదంలో 14 గురి మృతి

టోకియో, అక్టోబరు 30

హోక్కైడోలోని బొగ్గుగనిలో వాయువు అటుకొని 14 మంది చనిపోయారు ఇద్దరికి గాయాలు తగిలాయి. వారు ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నారు

ఆంధ్ర కమ్యూనిస్టు సమితి సమావేశం

నవంబరు 24-28 తేదీలలో భువనగిరిలో

హైదరాబాద్, అక్టోబరు 31

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు గారు ఈ వివరాలు ప్రకటన చేస్తున్నారు

"ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం నల్లగొండ జిల్లా భువనగిరిలో నవంబరు 24 నుండి 28 వరకు జరుగుతుంది. సమావేశం మంగళ 8 గంటలకు ప్రారంభ మవుతుంది

ఎజెండా 1 మధ్యంతర రిపోర్టుపై, 2 కృష్ణా, గోదావరి నదీజలాల సమస్య 3 ఇతరవిషయాలు

కార్యవర్గసమావేశం

కార్యవర్గ సమావేశం 1960 నవంబరు 18 నుండి 16 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది. సమావేశం 18 వ తేదీనుండి ఉదయం 10 గంటలకు ప్రారంభ మవుతుంది కనుక సభ్యులు 12 వ తేదీ రాత్రికే హైదరాబాద్ చేరుకోగలరు.

క్యూబా ఫిర్యాదుపై ఐరాస సమగ్ర చర్చ

జరపాలని క్యూబా డిమాండ్

ఐరాసకార్యాలయం, అక్టోబరు 30

క్యూబాపై అమెరికా తలపెడుతున్న దురాక్రమణ చర్యలను సూచిస్తూ ఐరాస సర్వసభ్య సమావేశం సమగ్రమైన చర్చ జరపవలసిందిగా క్యూబా ప్రభుత్వం నేడు ఐరాస కోరనున్నది.

ఇంతకుముందు రెండు సార్లు క్యూబా - అమెరికా సంబంధాలు గత కొద్దికాలంలో అమెరికా చర్యలవల్ల మరింత అధ్వాన్నమైన విషయం పాఠకులకు విదితమే.

అమెరికా దురాక్రమణ చర్యలను సూచిస్తూ ఐరాస కమిటీకి నివేదించడంచాలే, తరువాత ఐరాస సర్వసభ్య సమావేశమే విస్తృత సమావేశాల్లో చర్చించాలని క్యూబా ప్రతినిధివర్గంలోనివారుంటారు అయితే క్యూబా ఫిర్యాదుపట్ల ప్రభుత్వంగా ఐరాస ప్రధాన కార్యదర్శి నివేదించాలన్న పాశ్చాత్య సంఘం మూడవసగం 99 దేశాల పర్యవసానాన్ని ఐరాస నిరాకరించక పోవచ్చునని ఇక్కడి దౌత్య వర్గాలు భావిస్తున్నట్లు రాయిటర్ వార్త.

క్యూబా ఫిర్యాదును సోవియట్, తటస్థ సోషలిస్టు దేశాలు బలపర్చడం ఖాయమనుకుంటున్నారు

సెలవు

నవంబరు 1 వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవమైనందున 'విశాలాంధ్ర' కార్యాలయానికి సెలవు. నవంబరు 2 వ తేదీ సంచిక వెలువడదు పునర్దర్శనం నవంబరు 3వ తేదీ

—మేనేజరు

గజపతిరావునాయుడుకు యావజ్జీవ శిక్ష

హైదరాబాదు అక్టోబరు 31

తన భార్య కమలమ్మను హత్య చేసిన నేరానికి ఫీస్ ఎలెక్ట్రికల్ సూపరింటెండెంట్ శ్రీ గజపతిరావునాయుడుకు ఆంధ్ర హైకోర్టు యావజ్జీవశిక్ష విధించింది. ఇంతకు ముందు కృష్ణాజిలా సెషన్సుజడ్జి యిచ్చిన తీర్పును రద్దు చేసింది.

రంగుజాతులవారికి ఇళ్ళుదొరకక ఇక్కట్లు

జాతి వివక్షవల్ల అమెరికాలో 27 వేలమందికి కడగండ్లు

న్యూయార్క్, అక్టోబరు 30

గృహకలతి లభ్యంకాక ఇరవైవేలు కేలుమంది రంగుజాతులవారు బాధ పడుతున్నారని తేలిక తెలుపబడిన ఒక నివేదిక తెలియజేస్తున్నది.

'రంగుజాతులు - గృహకలతి' అనే అంశంపై రంగుజాతులు, గృహకలతి కమిటీకి కమిషను తన నివేదికలో పై విషయాలు అన్నాయి.

నివేదికను తయారుచేసిన కమిషన్ చైర్మన్ చేసిన ఈ విధంగా వ్రాశారు, "అమెరికాలో జాతి వివక్ష ఇంకా అపరిమ్యుక్తంగానేవుంది అఫ్రికా, ఆఫ్రికా దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుకొనడానికి అమెరికాలో అమలులోవున్న జాతివివక్ష విధానం అడ్డంగా వుంది

అమెరికాలో వివిధజాతుల ప్రజలు నివసిస్తున్నారు. అమెరికా పౌరులుగా తెల్ల, రంగు జాతులవారు సమాన స్థాయిలో నివసించగలిగితే ఆసియా, ఆఫ్రికా రాజ్యాలతో అమెరికా సంబంధాలేర్పాటు చేసుకొనడానికి ఎంతగానో దోహదపడుతుంది.

జాతి, వివక్షతకు, పాంఘిక, ఆర్థిక వివక్షతకు ఎలాంటి సంబంధమూలేదు. పౌరులుగానగా మరోజాతివారు నివసిస్తూంటే పాంఘికంగా వారంతా కలిసిపోయినట్లేనా వారు

వృత్తి పనులు చేసుకొనే నీగ్రోలు అనేవారికే తెల్లవారికి సామర్థ్యముంటి వారి వృత్తిని చేసుకు నీగ్రోలతో పాదృశ్యం తక్కువగానుంది

మాస్కోలో ప్రపంచ ప్రదర్శన శాల

1500 ఎకరాలలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు

మాస్కో, అక్టోబరు 30

1967 లో సోవియట్ యూనియన్‌లో ఏర్పాటు చేయబోయే ప్రపంచ తన్ను ప్రదర్శనశాల మాస్కో నగర నైఋతి భాగంలో 1500 ఎకరాల స్థలంలో నెలకొల్పబోతున్నారు

సోవియట్, విదేశ ప్రదర్శన శాలను అక్టోబరులో 1962 నుండి నిర్మించడం ప్రారంభిస్తారు.

ఈ వస్తు ప్రదర్శనశాలను రోజుకు 400,000 మంది సందర్శించగలగే విధంగా అందరూ చేస్తున్నారు

ఈ ప్రదర్శన శాలను మూడు భాగాలుగా విభజించుతారు. ఒకటి సోవియట్ ప్రదర్శనశాలలకు, రెండు, ఇతరులకు, మూడు అంతర్జాతీయ సంస్థలకు

క్యూబా ఫిర్యాదుపై చైనా కాల్పులు

పైకి, అక్టోబరు 30

కరకాత్రి క్యూమోయ్ దీవులపైన, చైనా ప్రజా రిపబ్లిక్ సేనలు జరపిన దాడులలో 71 కాల్పులు జరిపినట్లు చెప్పాడు

"చైనా సహాయంతో పోరాటం సాగిస్తాం"

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని ఫెర్హాత్ అబ్బాస్ ప్రకటన

రోమ్, అక్టోబరు 30

పశ్చిమ రాజ్యాల మారణాయుధాలకు అలవాటైపోవడం కన్నా చైనా ఆయుధాల సహాయంతో మేము ఆత్మ రక్షణ చేసుకుంటాం. స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తాం అని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని ఫెర్హాత్ అబ్బాస్ ఈనాడు అన్నారు.

ఈ విషయాన్ని ఇటలీ వార్తాపత్రిక 'జానిటా' తెలియజేసింది.

అబ్బాస్ ఇంకా ఇలా తెలియజేశారు

"కమ్యునిస్టు రాజ్యాలవారి ఆయుధాలకు అలవాటు పడిపోవడంకన్నా చైనా ఆయుధ సహాయంతో మమ్మల్ని మేము రక్షించుకొనడాన్ని మెచ్చుకుంటాం.

అల్జీరియా సోవియట్‌ను చేబట్టిందా లేదా అనే ప్రశ్నకు ఇంకా సమయం రాలేదు స్వాతంత్ర్య అల్జీరియా ప్రజలే తమదారిని తాము నిర్ణయించుకొంటారు. అల్జీరియాలోని క్లిష్టమైనవారు స్థితిలో పుష్కలంగా లేకపోవడం రాజ్యాల మధ్య అంతరాలు పెరగడం సహజమే అవుతున్నాయి. కాబట్టి స్వాతంత్ర్యం సాధించుకొన్న తర్వాత ఈ అంతరాన్ని అల్జీరియా ప్రజలు తమ కంటా సరిగ్గానే తీసుకుంటారు

చైనా, రష్యాలు మా మిత్రదేశాలు

ప్రముఖదినపత్రిక యుద్ధం అనుసంధానాలనుండి అల్జీరియా ప్రజలు పాల్గొన్నారు ఇది అన్యాయంగా అల్జీరియాప్రజలపై కక్షిపడింది చిన్న దేశాన్ని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు తమ బలంతోనీ క్రూరనిగ్రహంతోనూ గురి

[మిగతా 6వ పేజీలో]

క్యూబా సైనికుల సమాయత్తం

అమెరికా సైనికదాడి నుండి రక్షించుకొనేందుకై

హవానా, అక్టోబరు 30

క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదులు ఏ క్షణంలో సైనిక దాడి చేయవచ్చునని ప్రధాని కాస్ట్రో నిన్న తెలియజేయడంలో వేలాది సైనికులు ఈనాడు కవాతు సమావేశమౌతున్నారు

తెల్లవారక ముందే సైనికులు నగరంలోని సమావేశం జరుపుతున్న స్థలాలకు చేరి మూడవదళం పిలుపు ప్రస్తుతపరిస్థితిని గురించి సైనికులంతా తెలుసుకొంటున్నారు. ఈ సైనిక సమాయత్తం కావడం ఇది మొదటిసారి మాత్రమే ఇంకా ఇలాంటివి జరుగుతాయని తెలుస్తోంది

ప్రధాని కాస్ట్రో అమెరికా ధోరణి గురించి హెచ్చరిక చేస్తున్నప్పుడు సైనిక విమానాలు నగరంపై ఎగురుతూ ఉన్నాయి.

ఒక రాత్రి అమెరికా దౌత్య ప్రతినిధి మరొకరిని క్యూబాలో నిర్బంధంలో వుంచినందుకు అసమ్మతి తెలియజేయాలని అమెరికా దౌత్యప్రతినిధి గ్రాడీలాల్ తెలియజేశారు

గౌంటనామోలోని సేనల తరలింపు

అమెరికా అధికారుల వెల్లడి

వాషింగ్టన్, అక్టోబరు 30

క్యూబాలోని గౌంటనామో యుద్ధనౌక స్థావరానికి చెందిన 1450 మంది నౌకా సైనికులు వెనుకకు తీసుకొనబడుతున్నారని అమెరికా అధికారులు తెలియజేశారు

క్యూబా, సోవియట్ సంబంధాలు పటిష్టమవుతూ తయారవుతున్న సమయంలో తమ బలాన్ని పెంచుకొనుచున్న కృషిలో అమెరికా అధికారులు ఉన్నారని అమెరికా 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాసింది.

క్యూబాకు సోవియట్ సైనిక సహాయం చేస్తున్నదనే ఆరోపణపై న్యాటో దేశాలు యుద్ధస్థావరాన్ని తమ దేశాల్లో వుంచుకొనాలన్న అభ్యంతరం అమెరికా వేయదని తెలుస్తోంది

తమ బలం తగ్గించి వేయండి

క్యూబా, సోవియట్ సంబంధాలు పటిష్టమవుతూ తయారవుతున్న సమయంలో తమ బలాన్ని పెంచుకొనుచున్న కృషిలో అమెరికాధికారులు ఉన్నారని అమెరికా 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక వ్రాసింది.

క్యూబాకు సోవియట్ సైనిక సహాయం చేస్తున్నదనే ఆరోపణపై న్యాటో దేశాలు యుద్ధస్థావరాన్ని తమ దేశాల్లో వుంచుకొనాలన్న అభ్యంతరం అమెరికా వేయదని తెలుస్తోంది

జపాన్-అమెరికా సైనికసంధి రద్దు?

ఐరాసహామీయిస్తేసాధ్యమని జపాన్ ప్రధాని

టోకియో, అక్టోబర్ 30

ఐరాస గనుక జపాను భద్రతకు హామీ ఇస్తే జపాన్-అమెరికా రక్షణ ఒడంబడికను రద్దు చేసుకోడంలో తన ప్రభుత్వం వెనుకంజ వేయకని జపాను ప్రధాని హయాటో ఇకెడా నేడు అన్నారు

జపాను అమెరికా ఒప్పందం ప్రకారం అమెరికా స్థావరాలకు వారి తీసివేసి, తత్ఫలితంగా ఒక జాతీయ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ జపానులో తన పర్యటనను రద్దుచేసుకొన్నాడనీ ప్రధాని అన్నారు

కనీ ఐదు 20 వ జతకన్నా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని ఇకెడా పై విధంగా అన్నారు.

ఏంగురూ?

"మా పొరుగింట పెళ్ళి మూడు దచ్చేంత నిర్బంధోలిదినోదం!"

గార్వినామ సంవత్సరం
ఉ భా ఉ 9-06 శాస్త్రీయ శుద్ధ త్రయోదశి సా 5-27

విశాలాంధ్ర

మంగళవారం 1-11-1960

ఆశించినదీ, ఫలించినదీ

ఆంధ్రప్రదేశ్ అవతరించి నాలుగేండ్లు నిండాయి. ఈ అవతరణకోసం తెలుగువాడు తరతరాలుగా కలలు గన్నది, పోరాడింది. అది అవతరించిన దాదిగా సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలన్నింటా అనేకవిధాలఅభివృద్ధి జరగాలని ఆకాంక్షించింది. జరుగుతుందని ఆశించింది. ఒక్కమాటలో చెప్పాలంటే విశాలాంధ్రలో ప్రజారాజ్యం కావాలని కోరుకున్నది తెలుగు ప్రజానీకం.

చరిత్రలో నాలుగేళ్ళకాలం ఏమంత దీర్ఘకాలం కాదు. ఇంతలో అన్ని ఆశయాలూ నెరవేరతాయని ఆశించనూలేము. కాని ఆ కాలపరిమితికి లోబడి అనుకున్నవైనా జరగాలి. అందులో విశాలాంధ్ర యేర్పడినది నాలుగేళ్ళ క్రితమే అయినా, యేదో ఒక రూపంలో ఈ పాలకవర్గ పార్టీ యే పదమూడేళ్ళుగా దేశాన్ని ముక్తంగా పరిపాలిస్తున్నది. కనుక కేవలం నాలుగు సంవత్సరాల పరిమితినే చూపడమూ సరిగాదు.

ఈ కాలంలో అనేక నిర్మాణాలు తలెత్తాయి. అదివరకే తలపెట్టిన కొన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాయి. విద్య వైద్య సదుపాయాలూ, మొత్తం తెలుగు దేశపుటాదాయం, వంటలూ పెరిగాయి. పరిపాలనా విధానంలో కూడా కొంత మార్పు ముఖ్యంగా పంచాయతీల నాధారం చేసుకొని సమితులు పరిషత్తులూ ఏర్పడటం ద్వారా జరిగింది

కాని ఇవేవీ ఆశించినంతటివి కావూ కావు ఆశించిన ప్రాథమిక మార్పులు జరగటానికి ఇవి చాలవూ చాలవు ప్రజా స్వామ్యం, ప్రజల ఆదాయం, తెలుగువాటి పరిపంపదలు అభివృద్ధి చెందటంలో ప్రజల పాత్ర ఎంతగానో పెంపొందియుండవలసింది.

అనుకున్న మేరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి హెచ్చింది. సహకారోద్యమ, సమాజ వికాస కేంద్రాల వ్యాప్తి జరిగింది. రెండవ ప్రణాళికా కాలంలో మొత్తంఆశించిన అధికాభివృద్ధి 16½ లక్షల టన్నులు కాగా నాలుగు సంవత్సరాల అనంతరం అది సగంవరకే ఘటించింది. 11 లక్షల యకరాల భూమికి అదనంగా నీటి పారుదల కలగించాలని అనుకోగా ఇప్పటికది ఆరేడు లక్షల యకరాలకుమాత్రం లభ్యమవవచ్చని అంచనాలు తెలుపుతున్నాయి. మొత్తం రాష్ట్రాదాయం సాలుసరి సగటున ఏను శాతం పెరగాలని ప్రణాళిక ఆశించింది. మొదటి మూడు సంవత్సరాల్లో ఆ విధంగా పెరగవలసిన ఆదాయం 16 శాతం కాగా అందులో సగమే నెరవేరినట్లు లెక్కలవల్ల విదితమే

. వివరాలెలా వున్నా ఆంధ్రదేశపు రూపురేఖలను తీర్చి దిద్దవలసిన, గతంలో జరిగిన లోట్లను పూడ్చవలసిన ప్రధానాంశాలు కొన్ని వున్నాయి. అవెంతవరకు నెరవేరాయనేది గీటురాయిగా వుండటం యీ సందర్భంలో సముచితం.

తెలుగువాడు పారిశ్రామికంగా వెనుకబడుంది. ప్రత్యేక శ్రద్ధతో ఆలోటు తొలగించుకోందే యీ ఆధునిక యుగంలో కాలంతోపాటు, పెరుగుతున్న జనాభాతోపాటు తూగటమే కష్టం. కాని ఆ పరిశ్రమల విషయంలో మనకుగా మనం యెక్కువగా నిర్మించుకోనూ లేక పోయాం. అయిదారు భారీ పరిశ్రమల నిర్మాణానికి ఆశ జూపిన కేంద్రప్రభుత్వం పరగగా ఒక్కొక్కదానికీ యెగనాం పెడుతున్నా ఒత్తిడి తెచ్చి దాని వైఖరిని మార్చలేకనూ పోయాం. సాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాలవ, పోచంపాడు, వంశధార ప్రాజెక్టుల నిర్మాణాలయం విశాలాంధ్రను సాధించేందుకు ప్రత్యేక ప్రోద్బల మిచ్చింది ద్విభాషా, త్రిభాషారాష్ట్రి పెత్తనాలూ,పొరుగువారి ప్రమేయాలూ అంతరించి ఆ ప్రాజెక్టుల నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతాయనుకున్నాము. కాని పోచంపాడు వంశధారల నిర్మాణానికి ప్రారంభమే జరగలేదు. ప్రారంభించిన నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాలవలకు సరిపోయిన డబ్బు కేటాయింపులూ లేవు. పైగా తుంగభద్ర, కృష్ణా, గోదావరీ నదులపై అన్ని ప్రాజెక్టుల నిర్మాణాలూ ఆగిపోవాలనే అభాయిత్యపు పోరు పొరుగువారినుండి అడనంగా వచ్చివడ్డది.

రెండవ ప్రణాళికలో మన జనసంఖ్యకు సరిపోయినట్లు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించలేదు. మూడవ ప్రణాళికలోనైనా 600 కోట్లకు అందనాలు వేసి, 482 కోట్లకు తయారై, 387 కోట్లయినా కనీసం కేటాయింపమని ప్రదేశ్ ప్రభుత్వం కోరగా, ప్రణాళికా సంఘం 305 కోట్లకు మాత్ర, సుముఖంగా వున్నట్లు వెల్లడి.

పరిపాలనా విధానంలో ప్రజాస్వామ్యం అమల్లోకి రావాలనేది గాఢమైన ప్రజావాంఛ దాన్ని సఫలీకృతం చేసేందుకే పంచాయితీల నాధారం చేసుకొని పరిషత్తులనూ సమితులనూ ఏర్పరచామని ప్రభుత్వం చెప్పింది. ప్రజలు హర్షించారు. కాని ప్రభుత్వమూ, పాలకవర్గపార్టీ, అందులో ముఖ్యతత్వాలూ ఒక చేత్తో అందించిన ప్రజాస్వామ్యాన్ని మరొక చేత్తో పాత మార్చుతున్నాయి. అసలే పరిషత్తులకూ సమితులకూ పరోక్ష ఎన్నికలు. అందులో నామినేషన్లూ, కోఆప్షన్లూ నూ. ఇవన్నీ పాలకవర్గపార్టీ స్వార్థచింతనతో జరగటంవల్ల ప్రజాస్వామ్య వికేంద్రీకరణపోయి ఆ పార్టీచేతుల్లోనో, పెత్తనంచేస్తున్న ముఠా చేతుల్లోనో పైనుంచి కిందివరకూ అధికారం కేంద్రీకృతమై పోతోంది. ఈ అనుచిత వైఖరి సహకార సంస్థల్లోనూ, పంచాయితీల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ప్రజా ప్రతినిధుల చొరవను చంపివేస్తోంది. లంచగొండితనం మంత విచ్చలవిడిగా చెలరేగుతోంది.

ప్రజల భాషలో పరిపాలన జరగటం ప్రజాస్వామ్యం రాణించేందుకు ముఖ్యం. ఆ ప్రాతిపదికపైనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాం. నిన్నా, మొన్నా యేర్పడిన గుజరాత్, మహారాష్ట్రాల వంటివి, మనం విడిపోగా యేర్పడిన తమిళనాడువంటివి పరిపాలనా భాషగా వారి భాషలను నిర్ణయించుకున్నవి కాని అందుకంటే ముందు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న మనకు మాత్రం అది నేటికీ మృగ్యం.

పరిశ్రమల అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి సుస్థిర పునాదులు యేర్పడేందుకు మూలం ప్రజల ఆదాయాలు పెరగటం. అందుకు అవసరమైన భూసంస్కరణలూ, చట్టాలూ ప్రస్తావనని ప్రజలు ఆశించారు. తెస్తానని ప్రభుత్వం వాగ్దానం చేసింది.

కాని అదుపులేక ధరలు పెరిగాయి. పన్నుల భారమూ పెరిగింది. కార్మికుల ఆదాయాలు పెరగలేదు. ఉద్యోగుల ఆదాయాలు కొంత పెరిగినా, పెరిగిన ధరలకు అవి అందులో కలిగినవికావు. భూసంస్కరణల విషయంలో ప్రదేశ్ ప్రభుత్వ ధోరణి, ఇప్పుడు చర్చలోవున్న కౌలుదారీ రక్షణ బిల్లుకు మినహాయిస్తే, బహు అధ్వాన్నంగావుంది.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన యీ రోజున ఏమి సాధించుదామని దాన్నేర్పరచుకొన్నాం? ఎంతవరకు సాధించాం? ఇంకేం చేయాలి అని ఆలోచించటం అవసరం. ఎనలేని త్యాగాలు చేసి రాష్ట్రసిద్ధి పొందాం. విశాలాంధ్ర నేర్పరచుకున్నాం. ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకున్నాం ఇప్పుడా ఆందోళననూ చైతన్యాన్నీ పట్టుదలనూ కనపరచకపోతే ప్రణాళిక కేటాయింపులోనూ, ప్రాజెక్టుల నిర్మాణంలోనూ అన్యాయం జరిగే ప్రమాదం వచ్చి పడ్డది. అనేక విషయాల్లో ప్రదేశ్ ప్రభుత్వ వైఖరి మార్పించేందుకు ప్రజలు పూనుకోవాలి. ప్రజలూ, ప్రదేశ్ ప్రభుత్వమూ అంతాకలసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి.

తెలుగు ప్రజల చిరకాల వాంఛితమైన విశాలాంధ్ర అవతరించిన యీ వార్షికోత్సవం రోజు మనకు అందుకు దీక్షాదినంగా వుంటుందని ఆశిస్తున్నాం.

మెడికల్ కాలేజీ హాస్టల్లో వికృత చర్యలు

ప్రిన్సిపాల్ శిక్షణా చర్య తీసుకున్నట్లు అధికారి వెల్లడి

విజయవాడ, అక్టోబరు 30

గుంటూరు మెడికల్ కాలేజీ హాస్టల్లో కొందరు పాత విద్యార్థులు కొత్తవిద్యార్థులపట్ల అకథనించుకొన్న పద్ధతులు "అసాధారణంగానూ, అసభ్యంగానూ, అమానుషంగానూ" వుంటున్నాయంటూ ఒక విద్యార్థి తండ్రి "విశాలాంధ్ర" పత్రికకు ఆగస్టు 26 న రాసిన లేఖను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ పరేంద్ర బాదర్ ఐ. ఎ. యస్ విశాలాంధ్ర పత్రికా సంపాదకులకు ఈ క్రిందిలేఖను వ్రాశారు

"మీ పత్రికలో ప్రచురించిన లేఖ దృష్ట్యా కాలేజీ హాస్టల్ లో అవ్యవస్థగా వ్యవహరించిన విద్యార్థులపై తాను శిక్షణాచర్యలను తీసుకొన్నానని గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాకు తెలియజేశారు ప్రజలందరికీ తెలిసేందుకుగాను దయచేసి ఈవిషయాన్ని మీ పత్రికలో ప్రకటించవలసిందిగా కోరతాను"

సంజీవయ్య సందేశం

(1 వ పేజీ తరువాయి)

కార భారంతో కొలగాలి గ్రామ పంచాయితీలు, సహకార సంఘాలు తమ బాధ్యతలను తాము నిర్వహించాలి తమ కార్యక్రమాలను తాము నిర్వహించుకోవడంలో గ్రామ పంచాయితీ మరియు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు సహకరించాలి ఇప్పటికే జరిగినదాని గ్రామాల్లో సంక్షేమ రాజ్య స్థాపనకు మనం చూడగలుగుతాం ఇందుకుగాను సహకార సంఘ కార్యకర్తలకు, గ్రామ సేవకులకు, పాఠశాల కార్యకర్తలకు తగిన శిక్షణ యివ్వడం అవసరం.

భారతదేశం, తదితర దేశాలు మన రాష్ట్రాన్ని దేశంలోపల్లో చూస్తున్నాయి 14280 పంచాయితీలు, 271 పంచాయితీ సమితులు, 20 జిల్లాపరిషత్తులఎలా పనిచేస్తున్నాయో గమనిస్తున్నాయి

అందువల్ల మన రాష్ట్ర ప్రజలపైనా మరి ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల తదితర కార్యకర్తలపైన మహత్తర బాధ్యతవుంది నీగందరి పూర్వపు పూర్వపు సహకారంపైనే ఈ సంస్కరణ విజయం ఆధారపడి వుంది ఇందుకు రాష్ట్రప్రభుత్వం తాను చేయగల సహాయమంతా చేస్తుంది. అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరగడం తప్పదనిపిస్తే. అప్పుడప్పుడు కొంత నిరుత్సాహ కూడా కలుగుతుంటాయి

అయితే యీ తరుణాల ఏను గు-అడుగుడు నుడ్డివాళ్ళకధను శాశ్వతమైన తెస్తున్నాయి. ఈరోజు అవసరమైన కొన్ని విషయాలను ఉదాహరణగా పేర్కొంటాను

ఆంధ్రప్రదేశ్ కొన్ని వివరాలు

జిల్లాలు 1 లక్ష, 6 వేల 41 చ మైళ్ళు

జనాభా: 8 కోట్ల, 12 లక్షల, 60 వేల 188 మంది.

పురుషులు 1 కోటీ, 57 లక్షల, 42 వేల 912 మంది

స్త్రీలు 1 కోటీ,55 లక్షల, 17 వేల 221 మంది.

పురుషు కర్షకులు: 8 వేల 565 అంగళాలు

అడవిప్రాంతం. 1 కోటీ, 40 లక్షల 26 వేల ఎకరాలు.

జిల్లాలసంఖ్య	20
తాలూకాలసంఖ్య	188
రెవిన్యూ సెంద్రాలు	1000
పట్టణాలు	298
గ్రామాలు	26 వేల 450

పంట సంవత్సరాంతం 2 కోట్ల, 98 లక్షల 81 వేల ఎకరాలు

కొలు భూములసంఖ్య. 42 లక్షల 42 వేల 655

1958-59 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 61 లక్షల 56 వేల టన్నులు

1959-59 సంవత్సరంలో పారైన భూమి 68 లక్షల ఎకరాలు.

పాల ఉత్పత్తి 15 లక్షల 50 వేల గ్యాలన్లు

రైలుమార్గాల పొడవు 3,009 మైళ్ళు

జాతీయ రహదారులు 1,415 మైళ్ళు

రాష్ట్ర రహదారులు 3,598 మైళ్ళు

పెద్ద జిల్లారోడ్లు 8 220 మైళ్ళు

ఇతర జిల్లారోడ్లు 2,852 మైళ్ళు

గ్రామాల రోడ్లు 3 442

పాఠశాలలు 84 వేల157

కళాశాలలు 69

వృత్తి కళాశాలలు 86

రెండవ ప్రణాళికా పెట్టుబడి 179 కోట్ల 89 లక్షల రూపాయలు

1960-61 సంవత్సరపు బడ్జెటు

ప్రభుత్వ ఆదాయం. 82 కోట్ల 18 లక్షల రూపాయలు

ప్రభుత్వ ఖర్చులు 81 కోట్ల, 98 లక్షల రూపాయలు

పెట్టుబడి ఖర్చు. 82 కోట్ల 44 లక్షల రూపాయలు.

పైపై తెస్తున్నాయి. ఈరోజు అవసరాన్ని స్ఫురింపచేస్తూ ఒక్కొక్కదాన్ని ఒక్కొక్కరంగా భావిస్తాను నిజానికు అందరూ కప్పుడేకేక వార్డులుకాక అందువల్ల విదుర్యులు అన్ని విషయాలు పరిశీలించడం అవసరం ఒక దృష్టిగంధంగుంది చూడవలసిన" అని కంటి వయ్యి తెలియజేశారు.

మెట్రిక్ లో మాత్రం అనే ప్రాంతాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ సందర్శించారు

చేతుల్లోనో పైనుంచి కిందివరకూ అధికారం కేంద్రీకృతమై పోతోంది. ఈ అనుచిత వైఖరి సహకార సంస్థల్లోనూ, పంచాయితీల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ప్రజా ప్రతినిధుల చొరవను చంపివేస్తోంది. లంచగొండితనం మంత విచ్చలవిడిగా చెలరేగుతోంది.

ప్రజల భాషలో పరిపాలన జరగటం ప్రజాస్వామ్యం రాణించేందుకు ముఖ్యం. ఆ ప్రాతిపదికపైనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాం. నిన్నా, మొన్నా యేర్పడిన గుజరాత్, మహారాష్ట్రాల వంటివి, మనం విడిపోగా యేర్పడిన తమిళనాడువంటివి పరిపాలనా భాషగా వారి భాషలను నిర్ణయించుకున్నవి కాని అందుకంటే ముందు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న మనకు మాత్రం అది నేటికీ మృగ్యం.

పరిశ్రమల అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి సుస్థిర పునాదులు యేర్పడేందుకు మూలం ప్రజల ఆదాయాలు పెరగటం. అందుకు అవసరమైన భూసంస్కరణలూ, చట్టాలూ ప్రస్తావనని ప్రజలు ఆశించారు. తెస్తానని ప్రభుత్వం వాగ్దానం చేసింది.

కాని అదుపులేక ధరలు పెరిగాయి. పన్నుల భారమూ పెరిగింది. కార్మికుల ఆదాయాలు పెరగలేదు. ఉద్యోగుల ఆదాయాలు కొంత పెరిగినా, పెరిగిన ధరలకు అవి అందులో కలిగినవికావు. భూసంస్కరణల విషయంలో ప్రదేశ్ ప్రభుత్వ ధోరణి, ఇప్పుడు చర్చలోవున్న కౌలుదారీ రక్షణ బిల్లుకు మినహాయిస్తే, బహు అధ్వాన్నంగావుంది.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన యీ రోజున ఏమి సాధించుదామని దాన్నేర్పరచుకొన్నాం? ఎంతవరకు సాధించాం? ఇంకేం చేయాలి అని ఆలోచించటం అవసరం. ఎనలేని త్యాగాలు చేసి రాష్ట్రసిద్ధి పొందాం. విశాలాంధ్ర నేర్పరచుకున్నాం. ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకున్నాం ఇప్పుడా ఆందోళననూ చైతన్యాన్నీ పట్టుదలనూ కనపరచకపోతే ప్రణాళిక కేటాయింపులోనూ, ప్రాజెక్టుల నిర్మాణంలోనూ అన్యాయం జరిగే ప్రమాదం వచ్చి పడ్డది. అనేక విషయాల్లో ప్రదేశ్ ప్రభుత్వ వైఖరి మార్పించేందుకు ప్రజలు పూనుకోవాలి. ప్రజలూ, ప్రదేశ్ ప్రభుత్వమూ అంతాకలసి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి.

తెలుగు ప్రజల చిరకాల వాంఛితమైన విశాలాంధ్ర అవతరించిన యీ వార్షికోత్సవం రోజు మనకు అందుకు దీక్షాదినంగా వుంటుందని ఆశిస్తున్నాం.

పరీక్షా ఫలితాల నిలుపుదల

విద్యాశాఖ డైరెక్టర్ కౌంటరు దరిఖాస్తు

హైదరాబాదు, అక్టోబరు 30

అనితి దర్యాప్తుకు పాల్పడ్డ అభ్యర్థుల పరీక్షా ఫలితాలను నిలిపివేయడం పరిధులకేనని హైకోర్టులో దాఖలుచేసిన ఒక కౌంటర్ దరఖాస్తులో విద్యాశాఖ డైరెక్టర్ వాదించారు తమకున్న మెడికల్ ఎక్యూటేషనల్ అభ్యర్థులు, ప్రభుత్వ పరీక్షల కమీషన్ సభ్యులూ హెచ్ యస్ పి.పరీక్షలలో అనితికి పాల్పడ్డారనే ఆరోపణపై తమ పరీక్ష ఫలితాలను నిలిపివేసిన ప్రభుత్వ పరీక్షల కమీషనరు దర్యాప్తు సాగాలని కోరుతూ నుగ్గుగ విద్యార్థులు హైకోర్టులో రిట్ దరఖాస్తు చేసిన విషయం పాఠకులకు విదితమే

ఈవిద్యార్థులు హాజరైన కేంద్రంలో 1960 ఏప్రిలులో జరిగిన హెచ్ యస్ పి పరీక్షలకు సుమారు 800అభ్యర్థులు హాజరుకాగా వారి పరీక్షాధికారులు ఎంతో అప్రమత్తతతో వ్యవహరించి వారిని పట్టుకోగలిగారు ఎక్కువమంది తమ విజయానికి అక్రమ పద్ధతులపై ఆధారపడ్డారని. వీరు తమ దరఖాస్తులో పేర్కొన్నారు.

సమాధాన పత్రాలను పరిశీలించగా వారిలో 580 మంది అక్రమ పద్ధతులకు పాల్పడినట్లు తేటపడిందని, నిపుణుల సంఘం ఈ సమస్యను పరిశీలించి దరఖాస్తు దారులను దోషులుగా నిర్ణయించిందని అన్నారు.

ఫలితంగా వెంకటరెడ్డి ఎడ్యుకేషన్ బోర్డు అధ్యక్షుడు వారి పరీక్షా ఫలితాలను నిలిపివేసి వారిని ఒక సంవత్సరం పాటు పరీక్షలకు కూర్చోవకుండా బహిష్కరించారని చెప్పారు.

కర్నూలు కౌన్సిల్ రద్దు తీర్మానం

క్రమవిరుద్ధమని త్రోసివేత

కర్నూలు, అక్టోబరు 31

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్‌ను కనీసం రెండేండ్లపాటు రద్దుచేయాలని కోరే ఒక తీర్మానాన్ని కర్నూలు కౌన్సిల్ వారు ప్రభుత్వానికి త్రోసివేశారు

ఈ సందర్భంగా కమ్యూనిస్టు కౌన్సిలర్ శ్రీ సుంకన్నగారు సభలో తమ సందర్శగోళం మధ్యలేకి ఈ నిర్ణయానికి మూలకారణమైన చర్యని ప్రకటించేశారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ అర్జెంటు సమావేశం ఈనెల 27 న జరిగింది వైద్యుక్ మోజుకారాంచుకల్ల వైస్‌చైర్మన్ శ్రీ బి. వీరారెడ్డిగారు అధ్యక్షత వహించారు సమావేశం ముందున్న పరిపాలనా నివేదిక మూసాయిదాను కొద్ది సవరణలతో ఆమోదించారు తర్వాత మునిసిపల్ కౌన్సిల్ తనకిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసినందున పన్నుల అసీలు అధికారాలను ఎందుకు రద్దుచేయకూడదని ప్రభుత్వమిచ్చిన షోకాజ్ నోటీసును చర్చించి, యిరవైమంది కౌన్సిలర్లు శ్రద్ధగా పన్నుల కమిటీ తర్యలను పరిశీలించగలదు కనుక ప్రభుత్వం తనదర్యను నిలుపుదల చేయవలసిందని కోరారు.

ఈ మునిసిపల్ కౌన్సిల్‌ను కనీసం రెండేండ్లవరకు రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ కటారి అనామయ్యగారు ప్రతిపాదించిన తీర్మానం చర్చకు వచ్చింది. కొందరు సభ్యులు తీర్మానం వ్యతిరేకించారు ఇంతలో శ్రీ టి మహేశ్వరరావుగారు తీర్మానం అనుమతించదగింది కాదని పొయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

దీనిపై అధ్యక్షులు రూలింగ్ యిచ్చేలోగా సభలో గందరగోళం బయలుదేరింది సభను కంట్రోల్ చేయవలసిన అవసరముగా యాంత్రిక కార్యిపోయారు

గందరగోళంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అంగీకరిస్తూ అధ్యక్షులు రూలింగ్ యిచ్చారు వెంటనే సభ ఇక ముగిసిపోయిందా అని శ్రీ పి ఆర్ కృష్ణారెడ్డిగారు తేల్చిపోయారు

తీర్మానం డ్రాప్ చేయడానికి మీ గారు? వీలైనా చేయాలంటే నేను వక్తలని తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ షేక్ రహమ్మద్ పట్టుబట్టారు

తత్ఫలితంగా సభలో గందరగోళమైంది.

ఈ దశలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్ సుంకన్నగారు ప్రసంగం అందరి దృష్టిని ఆకర్షించింది. "ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్యానికి అవకాశం లభించేలా మునిసిపల్ కౌన్సిల్ ఇందులో అనేక అవకతవకలు ఉండకమ్చుగారు. కాని ఉన్న ఆ కొద్దిపాటి ప్రజాస్వామ్యాన్ని రద్దుచేయాలనడం చాలా అన్యాయం ప్రజల మనపై ఉంచిన బాధ్యతలను దుర్వినియోగం చేయడమే కాగలదు మన దేశంలోను రాష్ట్రంలోను ప్రజాస్వామ్యంపై దెబ్బతీసి నియంతృత్వాన్ని స్థాపించాలనేవారు ఉన్నారు అలాంటి వారు మన కౌన్సిల్ లో కూడా కొందరున్నారు నిరంకుశపద్ధతికి కాదన్నట్టే విధంగా మూసివేసిన కోరడం గన్నీయం కనుక తీర్మానాన్ని ప్రతిపాదించినట్టే దాన్ని ప్రజాస్వామ్యాన్ని రద్దుచేయాల

ప్రభుత్వరంగం ద్వారానే పారిశ్రామిక విప్లవం సాధ్యం

ఎ. ఐ. సి. సి. లో ప్రధాని నెహ్రూ ప్రసంగం

కరీంనగర్ కుర్లానగర్, అక్టోబర్ 30

భారతదేశాన్ని పారిశ్రామికవంతం చేయగల సత్తా గాని, అందుకవసరమైన మానవేతర స్తోమతుగాని ప్రయివేట్ రంగానికి లేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు. దేశంలో పారిశ్రామిక విప్లవాన్ని గొనితావడం ఒక్క ప్రభుత్వరంగంలోనే ప్రణాళికా బద్ధమైన ఆర్థిక కార్యకలాపాల ద్వారా మాత్రమే సాధ్యం కాగలదని ఆయన నొక్కి చెప్పారు.

ఇక్కడ మహాకరీంనగర్ ఎ ఐ సి సి కృతజ్ఞత ఫంచర్ప్ ప్రణాళికల సంబంధించిన పీ కార్యక్రమం పై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రధాని నెహ్రూ పై విధంగా అన్నారు ప్రణాళికలో రంగానికి లాభాన్వేషణ దృష్టి ఎక్కువని, భారీపరిశ్రమలను పెంచాల్సి భారతదేశంలో పారిశ్రామిక విప్లవం తీసుకరాగల శక్తి పూర్వజ్ఞాలు దానికి లేవని ఆయన అన్నారు అటువంటి పనిని ప్రభుత్వమొక్కటే చేయగలదని మాత్రమే ఆయన చెప్పారు.

ప్రధానినెహ్రూ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు

"పారిశ్రామికీకరణ అంటే కేవలం కర్మాగారాలే కాదు! కర్మాగారాలే కాదు! ఇవి ఫలితాలు. పారిశ్రామికీకరణ అంటే ప్రజల జీవితాలు మారడం. వారి ఆదాయాలు పెరగడం. వారి ఎక్కువ పెంపుదల కూలీలు మారడం. వారి ఆదాయం పెంచడం. వారి జీవితాలు మార

రేడియో

బుధవారం, నవంబరు 2
శ 1882, కార్తీక 11

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసారం కిరణ్ పాటలు - ఏకతారిగా (రాయప్రోలు), 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు, 7-15 హైదరాబాద్ ఎ వార్తలు, 7-45 సంగీత శిక్షణ, 8-0 అంతా, 8-15 హిందీ పాఠాలు, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 మహిళా సమాజం (హైదరాబాద్), 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగు, 3-30 టి ఎస్. రాజరత్నం పిళ్ళై నాదస్వరం, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్), సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ, 6-15 గ్రామస్థులకు 7-0 తెలుగు; 7-15 గ్రామస్థులకు, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్), 7-40 లలిత సంగీత్, 8-0 సమకాలము (వాటికి) రవీంద్రుని రచనకు తెలుగునేత వింజమూరి శివరామారావు, 8-20 నాట్యసంగీతం; 9-0 అంతా, 9-15 లలిత సంగీతం, 9-30 లలిత సంగీతం - ఘంటసాల, కమలా చంద్రబాబు, ఎమ్ ఎస్. రామారావు, 10-30 సమాప్తి.

హైదరాబాద్ ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం. 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు, 7-15 ఎమ్.ఎ సుందరం వేణువు, 7-45 సంగీత శిక్షణ, 8-0 అంతా, 8-15 హిందీ. పా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ్ శుద్ధకల్యాణ్, మధ్యాహ్నం. 12-30 కార్మికులకు 1-0 మహిళా సమాజం, 2-30 బాపూరావ్ జోషి · ఖయాల్ ముల్తాని, 1-50 తెలుగు, 2-10 ఉర్దూ, 2-20 ఉన్నత పాఠశాలలకు [ఉర్దూ), సాయంత్రము · 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీ. పా; 6-15 ఉర్దూలో కథ కార్యక్రమము, 7-0 తెలుగు, 7-15 ఆజాద్ ప్రభాత్, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 లలిత సంగీతం, 8-0 కథ నాదు సంగీత్, 8-45 బాపూరావ్ జోషి ఖయాల్ భాగశ్రీ, 9-0 అంతా; 9-15 ఉర్దూ. 9-50 అహ్మద్ దబ్బర్ క్లారినెట్, 10-10 బాపూరావ్ జోషి · ఖయాల్ జైజైవంతి, 10-30 సమాప్తి

హైదరాబాద్ - బి

49.02 మీ. [6120 కిలోహెర్జ్]

ఉదయం 6-30 హైదరాబాద్ ఎ వార్తలు

అదినాకు ప్రేతైనది!



సాతేవారి
మిల్కు చాక్‌లెట్

PHAROS 4 TEL

పాతే బిస్కుటీ అండ్ చాక్‌లెట్ కో. లిమిటెడ్, పూనా-2

బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 31
(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం

	రు	అ	పై
నూలిమి పొట్లా	186	0	0
మూడు	185	4	0
పవరను	91	0	0
కెండి 100 తులములు	228	0	0
1 తులము	2	4	0

ధాన్యం

24 నెంబరు	రు 31	8	0
కంకణాలు	29	8	0
12 నంబరు	28	12	0
అక్కుల్లు	28	4	0
తరుగు	28	4	0

బియ్యం

24 నెంబరు	18/-	75	0 0
కంకణాలు		69	0 0
12 నెంబరు	65	12	0 66 0 0
అక్కుల్లు		68/-	65 0 0
తరుగు		68/-	65 0 0

అపరాలు

మినుములు 240 పౌం		51	0 0
కందులు	40/-	48	0 0
నల్లశెనగలు [మొగాలి]		48	8 0
పచ్చపెసలు 280		46	8 0
పచ్చపెసలు (మెట్టపి)	45/-	46	0 0
శెనగలు (తేలపాటి)		51	0 0
,, (కంబాలు)		46	0 0
ధనియాలు 26 కేసులాలు	56/-	57	0 0
ఉలవలు	38 8 0	43	0 0
ఆముదాలు		52	0 0
పండుమిరప (ఉయ్యూరు)		118	2 6
కొబ్బరినూనె డబ్బా		48	0 0
బెల్లంలో మలుగు		4 10 0	5 0 0
బెల్లం ,,		4 8 0	5 8 0
మిర్చి ,,		20/-	26 0
నీరుల్లి ,,		2 0 0	2 8 0
చింతపండు ,,		6 0 0	10 4

80 86 మీ. [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం. 12-30 హైదరాబాద్ ఎ వార్తలు; 2-10 పద్యులిక్, 2-20 ఎమ్. ఎ సుందరం వేణువు, 3-45 హైదరాబాద్ ఎ వార్తలు

50.12 మీ. [5985 కిలోహెర్జ్]

సాయంత్రం 6-0 హైదరాబాద్ ఎ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు 7-15 గ్రామస్థులకు, కిసేపాలేమిటి? చేసుకోవలసిన పాలు, 7-30 హైదరాబాద్ ఎ. వార్తలు, 9-0 అం. పా, 9-15 సంగీత పాటలు గీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వార్తలు, 10-30 సమాప్తి.

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోహెర్జ్)

ఉదయం · 6-55 సుప్రభాతం ఎ వార్తలు, 1-0 తెలుగు, 7-15 వాద్యగోష్ఠి, 7-30 మద్రాసు ఎ వార్తలు, 8-0 అం. పా

211 8 మీ (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నము 12-0 కార్మికులకార్యక్రమము [తమిళము], 12-8 మద్రాసు ఎ వార్తలు, 1-0 కదంబం, 1-30 అంతా, 1-40 గీత మంజరి, 1-50 తెలుగు, 2-0 ఉగుపరగీతం, 2-10 మ ఎ వార్తలు

211 8 మీ (1420 కిలోహెర్జ్)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు [ఆంగ్లం], 6-0 అంతా, 6-5 మద్రాసు ఎ. వార్తలు, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం] 6-20 కదంబం; 7-0 తెలుగు, 7-15 బృందగానము, 7-30 రాగవిళక్కం చిత్రహారం, పొన్నాప్పా, 7-45 ప్రసిద్ధ పురుషులు; ఆదిభట్ల నారాయణదాసు శ్రీరంగం నారాయణబాబు ప్రసంగం; 8-0 కాటికి విజయవాడ వార్తలు, 8 30 ఆసియా-1960 రూపకము (తమిళము) ఆంగ్ల మాన్యక కె పి రంగాచారి; 8-50 వాద్యసంగీతం, 9-0 అం. పా. 9-45 పాశ్చాత్య సంగీతం, 10-10 పాశ్చాత్య నాట్య సంగీతం, 10-30 సమాప్తి

వైరా ప్రాజెక్టు క్రింద నీరు వదలటంలో అవకతవకలు

అయకట్టుక్రింది పంటకు ముప్పుకల్గేనూచన

వైరా, అక్టోబరు 30

ఖమ్మంజిల్లా వైరా ప్రాజెక్టుక్రింది భూములకు నీరు సప్లయి చేయడంలో ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు చాలా అవకతవక పద్ధతులను అవలంబిస్తున్నారు ఫలితంగా ఆయకట్టు క్రింది పంటకు ముప్పు కల్గే సూచనలు కనిపిస్తున్నారు.

అనుభవముతో ప్రాజెక్టు రైతులు చెపుతున్న 'మాటలను పెడచెవిని పెట్టి, తాము పట్టినకుందేటికి మూడే కాళ్ళన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఈ అధికారుల అజాగ్రత్త చర్యలవల్ల ప్రాజెక్టుక్రింద 14 వేల ఎకరాలలోని పరిపంట నాశనమయ్యే పరిస్థితి సంభవించింది. ఈ తరుణంలో పరిష్కారము పుష్కలంగా పుండవలసిన నీరు ప్రాజెక్టులో లేకపోగా, పున్న కొద్దినీటిని సక్రమపద్ధతిలో విడుదలనందున పొలాలన్నీ బీటలు వారిపోతున్నవి.

ఇటీవల ప్రాజెక్టు రైతు ప్రతినిధులు కరంగల్ వెళ్లి సూపరింటెండింగ్ ఇంజనీయర్‌ను కలుసుకొని, ప్రాజెక్టులోని నీటి సంకటం గురించి కొన్ని ఉత్తర్వులు తీసుకొచ్చారు. (ఈ విషయం విశాలాంధ్ర ఇదివరకే ప్రకటించింది.

ఆ సూపరింటెండింగ్ ఇంజనీయరు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం వారం రోజులు సక్రమంగానే నీరు వదిలారు తిరుపరి మరో పద్ధతిని ప్రవేశపెట్టారు.

ఈ పద్ధతివల్ల పరిపాలాలు ఏమీతడవక పంట నాశనమైపోతుందని ఇటీవల ఇక్కడికి వచ్చిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్‌ను కలుసుకొని వైరా పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చింతనిప్పు సర్వయ్య, జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కొండబోయిన వెంకయ్య, వైరా బ్లాక్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ కాళమూరి పీతాంబయ్యగార్లు తెలిపారు

పరిస్థితులను పునరాలోచించుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఆచరణయోగ్యమైన మరో పద్ధతిమీద అందరికీ సక్రమంగా నీరు అందునట్లు రైతు ప్రతినిధులు చెప్పిన సూచనమీద క్రొత్త ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పద్ధతిపై నీరు వదలితే మంచిగానే వుంటుందని రైతులు సంతృప్తి చెందారు. కాని యీ పద్ధతి సరిగా అమలు జరుగకపోతే నిన్న మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ శ్రీ జయసింహా, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆదంటు సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె వెంకటేశ్వరావుగార్లు ఇక్కడికి వచ్చి, ప్రాజెక్టు గ్రామాలకు చెందిన కొందరు పంచాయతీ అధ్యక్షులను, రైతులను పిలిపించి, ప్రాజెక్టులోని క్రింది గ్రామాలకు నీరు సరిగా సప్లయి కాకపోతే మీతో ఆచరణయోగ్యంకాని మరో క్రొత్తపద్ధతిని ప్రవేశపెట్టారు.

ఈ పద్ధతిప్రకారం క్రింది గ్రామాలకు, పైగ్రామాలకుకూడా సప్లయవుతుందని రైతులు నమ్మకపెట్టుకొన్నారు. కాని రైతులు చెప్పేదంతా ఓపికగా వినకుండా తమ ఇష్టం వచ్చినట్లు నీరు వదలుటకు పుత్తడ్యులు జారీ చేశారు. ప్రాజెక్టు క్రింది పొలాలకు పూర్తిస్థాయి నీరు దిలిపెట్టామని వారు సంతృప్తి చెందుటకు ఈ పద్ధతి అవలంబించినట్లుగా బోధపడుతున్నది. ఈ అవకత పుత్తడ్యులవల్ల ప్రాజెక్టు క్రింది పరిపాలన్నీ పూర్తిగా దెబ్బతిని పరిస్థితులు సంభవించినవి పై అధికారులు వెంటనే పునరాలోచించుకొని అనుభవము గల ప్రాజెక్టు రైతుల నుండి ఒక కమిటీని నియమించి, వారి సూచనల మేరకు నీరు సప్లయి చేసినట్లయితే కనీసం అర్ధపంట అయినా పండునని రైతులు ఆశిస్తున్నారు. (వి. వి.)

బ్యాడ్‌మింటన్ పోటీలు

తణుకు, అక్టోబరు 27

డిశంబరు 17 నుండి 25 వ తారీఖు వరకు హైదరాబాద్‌లో జరుగబోవు జాతీయ బాల్ బ్యాడ్‌మింటన్ ఆటల పోటీలలో పాల్గొనుటకు నిమిత్తం రాష్ట్రములో నవంబరు 28 నుండి 27 వరకు అఖిలభారత బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ ఆంధ్ర రాష్ట్రప్రభేద్ బాల్ బ్యాడ్ మింటన్ ఆటలపోటీలు జరపబడుతాయి. ఆంధ్రరాష్ట్రం తరపున ఆసక్తుండు అటగాండ్రు (పురుషులు, బాలురు) ఎన్నుకొనబడతారు.

16 సంవత్సరముల వయస్సులో పెట్టిన మ్యాచీలలో పాల్గొనుటకు విద్యార్థులు కూడ పుట్టినతేదీ సర్టిఫికేటు, వారు ఆడు పొజిషను, ఆటనైపుణ్యతను నవంబరు 10 వ తేదీలోగా క్రింది అడ్రసుకు పంపాలి "సందూరి సరసింహారావు కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర బాల్ బాడ్‌మింటన్ సంఘం, తణుకు"

* * *

కృష్ణాజిల్లా ఆటల పోటీలు నవంబరు 8, 9 10 తేదీలలో "మల్లి కార్యవనరు

కోర్టు ఉత్తర్వు అమలుకు అడ్డంకి

బందరు, అక్టోబరు 30

బందరు తాలూకా, చెరుకుపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఇల్లూరి కాళమయ్యగారు కృత్తివెన్ను గ్రామ కాపురస్తులు, శ్రీ పూనపరా జు సూర్యనారాయణరాజుగారి వద్దయ 18-62 సెంట్లు మాగాణి భూమిని రు. 17500/- కొని, రు. 5000/- బయానా యిచ్చి స్వాధీన కంట్రాక్టు క్రాయించుకున్నారు. భూమిని (కాపు సభ్యులు శ్రీ పి కమిదేశ్వరరావుగారి స్వగ్రామమైన) యాండపల్లి గ్రామస్థులు తమ కమ్మలేదనే దురుద్ధేశంతో అమ్మిన ఆయన మీద కక్షసాధించారు. ఈయన పశ్చిమ గోదావరిజిల్లానుండి వచ్చి వంటరిగా యుండుటచేత భయపడి తమ స్వగ్రామైన పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్ళిపోవుటకు తన సొంతగ్రామ చెరుకుమిల్లి గ్రామం వెళ్ళాలనుకొంటున్నారు అందుకుగాను, చెరుకుపల్లి గ్రామస్థులు కాల్గుబట్లలో పొలాలు కొనేటట్లు కొని వెళ్ళుచుండగా మార్గమధ్యంలో యున్న యాండపల్లి గ్రామంవద్ద చెరుకుమిల్లి, యాండపల్లి గ్రామములకు రెంటికి మధ్యనైన శ్రీ పిన్నింటి వెంకటస్వామి, (శ్రీ కమిదేశ్వరరావుగారి అన్నకుమారులు) గారు తేటిరాజుగారి అనే వారితో బండ్లు ఆపు చేయించారు. ఇంతలో, మూసపల్లిగారి తమ్ముడు యీనిన మహాంకాళిరావు యింకా మరికొందరు వచ్చి, యీ బండ్లవారిని కొట్టారు కేకలు కొనదలచిన పొలాన్ని మీరు కొనే మొనగాళ్లటరా" యని చాలా తిట్టి గొట్టి తిట్టారక బండివారిలో కొందరు 70 యేండ్ల వయస్సు గల్గిన మహిళ రైతు యిల్లూరి సుబ్బయ్యగారికి బలమైన గాయాలు తగిలి, చెయ్యి విరిగిపోయింది. ఈయన బందరు జనరల్ ఆసుపత్రిలో యున్నారు. ఈ ఘటన ఈ నెల 21 వ రాత్రి 7½ గంటల ప్రాంతంలో జరిగింది. (భూమి సమ్మిన రాజుగారి రెండెడ్ల బండి తోలుకునిపోయినారు. పోలీసులు బండి స్వాధీనం చేసుకున్నారు)

అమ్మిన పొలంలో బసంగి తరిపైన సుమారు 1 ఎకరం పూడ్చియున్నది. ఆ పైన తోసుకుపోవుటకు కూడా సత్రాజరగుతున్నదని తెలిసి వెంటనే 144 సెక్షన్ కింద భూమి కొన్న ఆసామి అర్జీ పెట్టుకున్నారు

సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ కోర్టు నుండి 14412 పి ఆర్ పి క్రింద చెరుకుమిల్లి పంచాయతీ అధ్యక్షుడు (భూమి కొన్న వ్యక్తి) అర్జీదారు తెచ్చుకున్నారు. ఈ అర్జీదారు ప్రకారం బంటుమిల్లి పోలీస్ స్టేషను (బందరు సర్కిల్) నుండి కానిస్టేబుళ్ళు యాండపల్లి కాళ్ళాత గ్రామ మునసబు పోలీసులను తనయింటికి పిలిపించి సెక్షన్ 138 వచ్చిన విధంగా జాగాబూరుకులు తిట్టి పోలీసులను కొట్టి, పోలీసులను అసభ్యజరపనీయలేదు. ఈ ఆర్భాటం అంతా గుమిగూడివున్న ప్రజలు విని, యీ విధంగా అయితే గవర్నమెంటు అనేది యిక లేదా అని విస్తుపోతున్నారు.

సభలు - సమావేశాలు

ఏలూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం 8-11-60న ఉదయం 10 గంటలకు ఏలూరు ఆఫీసులో జరుగుతుంది.

* * *

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యకర్తల సమావేశం ఖమ్మంలో నవంబరు 8 తేదీ మధ్యాహ్నం 2 గం॥ నుంచి 5 వ తేదీవరకు జరుగుతుంది

* * *

మహబూబునగరజిల్లా కమ్యూనిస్టు పార్టీ చతుర్థ మహాసభ కొల్లాపురం తాలూకా సింగవట్నం గ్రామములో నవంబరు 3, 4, 5, 6 తేదీలలో జరుగుతుంది. ప్రతినిధులందరూ నవంబరు 2 వ తేదీ సాయంత్రానికి సింగవట్నం గ్రామం చేరుకోవాలి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నీలం రాజశేఖర రెడ్డిగారు ఈ సభలో పాల్గొంటారు.

స్మారక టోర్నమెంట్సు"వారి ఆధ్వర్యాన జరుగుతాయి నవంబరు 4 లోగా దరఖాస్తులు "యువజన సంఘం, భట్లపెనుమర్రు, పి. ఓ. కృష్ణా జిల్లా"కు పంపేది.

* * *

శేషారావు మెమోరియల్ ఆల్ ఇండియా బాడ్ బాట్ మెంటన్ బాల్గల వార్షిక పోటీలు నవంబర్ 29 నుండి ప్రారంభమై డిశంబర్ బాల్గల ఫైనల్సు ఆడటంతో పూర్తి కాబడతాయి. దీంలో పాల్గొన గోరువారు నవంబర్ 19 వ తేదీలోగా ప్రవేశ రుసుము రు 5/- తో దరఖాస్తులు పంపవలెను. పాల్గొనుటకు రిజిస్టరు పుంటుండి బాటి టీములవారికి ఉచిత భోజన వసతులు ఏర్పాటు చేయుదురని కార్యదర్శి శ్రీ తమ్మనీడి వెంకటనారాయణగారు తెలియజేస్తున్నారు (వి. వి.)

శ్రీ వెంకటేశ్వర బి. కాం, బి. ఇడి పరీక్షా ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 29

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు 1960 సెప్టెంబరులో జరిపిన పరీక్షలఫలితాలను క్రింద ప్రకటించారు.

(I) బి. కాం. డిగ్రీ పరీక్ష (పాత రెగ్యులేషన్స్)

పార్ట్ I ఇంగ్లీషు

మొదటి తరగతి: లేదు
రెండవ తరగతి: లేదు
మూడవ తరగతి 2, 3 మాత్రమే.

పార్ట్ II హిందీ

మొదటి తరగతి లేదు.
రెండవ తరగతి · లేదు.
మూడవ తరగతి 4 మాత్రమే

పార్ట్ III ఆప్షనల్ గ్రూపు

మొదటి తరగతి. లేదు.
రెండవ తరగతి లేదు.
మూడవ తరగతి: 6 7 12

పార్ట్ III గ్రూప్ 'ఎ' లో మాత్రం ప్యాసైనవారు

18 నుండి 18 21 22 మాత్రం.

పార్టు III గ్రూపు 'బి' లో ప్యాసైనవారు

8 10 11 24 నుండి 29.

(ii) బి. ఇడి డిగ్రీ పరీక్ష

మొదటి తరగతి. లేదు.
రెండవ తరగతి. లేదు.
మూడవ తరగతి. లేదు.

పార్ట్ I లో మాత్రం ప్యాసైనవారు

1 నుండి 4 6 7 9 11 నుండి 17 20 నుండి 22 25 26 28 నుండి 31 33 నుండి 38.

పార్ట్ II మాత్రం ప్యాసైనవారు · 17 19 39.

పార్ట్ III మాత్రం ప్యాసైనవారు. 20 మాత్రమే.

ఆంధ్ర విశ్వవిద్యాలయ బి.యస్.సి. అగ్రికల్చర్ ఫలితాలు

కాకినాడ, అక్టోబరు 28

అక్టోబరు 1960 లో జరిగిన బి. యస్‌సి అగ్రికల్చర్ ఫలితాలను ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ప్రకటించారు.

పూర్తి ప్యాసు లేదు.

అగ్రానమీ ప్లాంట్ హజ్బండ్రీ 42 43 45 నుండి 50 52 నుండి 63 65 66 69 71 72 73 76 నుండి 87.

అగ్రికల్చర్ బోటనీ. 52 58 63 66 67 70 83.

అగ్రికల్చర్ కెమిస్ట్రీ: 45 58 61 65 68 69 72 73 75 77 84 86.

అగ్రికల్చర్ ఎంటమాలజీ 47 51 52 54 62 63 66 74 75 78 88.

అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (మెకానికల్) · 42 44 48 58 57 58 59 63 67 68 79 82 87.

అనిమల్ హజ్బండ్రీ. 44 50 51 52 88

మహారాష్ట్ర మైసూరు సరిహద్దు తగాదా

కొల్హాపూర్ అక్టోబరు 30

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు సత్యాగ్రహం నవంబరు ఒకటవతేదీన కొల్హాపూర్‌లో ప్రారంభంకానుంది, మొదటి సత్యాగ్రహ దళానికి కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ కాకా పాటిల్ నాయకత్వం వహిస్తారని నేడిక్కడ బహిరంగసభలో సంయుక్త మహారాష్ట్ర పరిషత్ కార్యదర్శి పార్లమెంటు సభ్యుడూ అయిన శ్రీ దాజిబా దేశాయి ప్రకటించారు.

ఆదివారం కలెక్టరు ఆఫీసులో పని ఆపుచేసే పుద్దేశంతో శ్రీ పాటిల్ తన దళంతో కలెక్టరు ఆఫీసుకు వెళ్ళగలరని శ్రీ దేశాయి చెప్పారు.

సభలో శ్రీ యస్. ఎ. డాంగే, కాకాపాటిల్, పి కె. అత్రే, దత్తా దేశముఖ్, తదితర సమితి నాయకులు ప్రసంగించారు.

అంతకుముందు సమితి కొల్హాపూర్ కమిటీవారు నగర వీధులల్లో గొప్ప ఊరేగింపు జరిపారు

ఈనెల ఉదయం సమితి పార్లమెంటరీబోర్డు శ్రీ డాంగే అధ్యక్షతను సమావేశమై సరిహద్దు సత్యాగ్రహానికి సంబంధించిన కార్యక్రమ వివరాలను నిర్ణయించారు.

బోర్డు సమావేశంలో దాజిబా దేశాయి, దత్తా దేశముఖ్, బి ఆర్. పాటిల్, సర్దేశాయి, యస్. కె విమాయే అ హాజరయ్యారు.

కాంగో నాయకుల విభేదాల పరిష్కారానికి రాజీసంఘం

15 ఆఫ్రికా ఆసియా రాజ్యాలతో ఏర్పరచడానికి నిర్ణయం

న్యూయార్క్, అక్టోబరు 30

కాంగో రాజకీయ నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించడానికి కృషి చేసేందుకు 15 ఆఫ్రికా, ఆసియా రాజ్యాలతో ఒక సామరస్య సంఘాన్ని నిర్మించేందుకు కాంగో వ్యవహారాల సలహా సంఘం సూత్రప్రాయంగా అంగీకరించింది.

కాంగో సలహా సంఘంలోని పశ్చిమ రాజ్యాలు స్వీడన్, కెనడా నెదర్లాండ్ మినహా మిగతా 15 రాజ్యాలు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటాయి ఆ 15 రాజ్యాలు ఇవి: మలయా, ఇండోనీషియా, సెనిగాల్, గినీ, ఇండోనీషియా, లైబీరియా, బర్మా, అరబ్ రిపబ్లిక్, ఘానా, టునీషియా, సూడాన్, భారతదేశం, పాకిస్తాన్, మొరాక్కో, నైజీరియా, మాలి.

కాంగోలో తన చర్యలను సోవియట్ విమర్శించిన తరువాత హామర్షోల్డ్ ఈ కాంగో సలహాసంఘాన్ని ఏర్పరచారు.

రాజీసంఘం పరిశీలనాంశాలు పైవానివి, లియోపాల్డ్‌విల్లే కెళ్ళే దేదైనా సలహాసంఘం సమావేశంలో నిర్ణయం జరగలేదని అభిజ్ఞవర్గాలు అన్నాయి

"సామరస్యం అనే అంశానికి" వివరణపై సమావేశం ఎక్కువగా చర్చించిందని, ఈ విషయమై శ్రీ కృష్ణ మీనన్ సుదీర్ఘంగా ఉపన్యసించారని తెలుస్తోంది.

కాంగో సామరస్య సంఘం సభ్యుల పేర్లు వచ్చే వారం ప్రకటించబడతాయని, కాంగో నాయకుల విభేదాల పరిష్కారానికి తోడ్పడుతుందని సర్వసభ్య సమావేశం ఇచ్చిన ఆశేశాన్ని నెరవేర్చడానికి కనీసం ఆరు మాసాలు పడుతుందని ఆఫ్రికా ఆసియా వర్గాలు తెలియజేశాయి.

ఈ సంఘానికి ఉన్న తాధికారాలు గల ఒక అధ్యక్షుడు నియమింపబడవచ్చునని, ఆయా ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు ఎక్కువగా దానిలో సభ్యులుగా ఉండవచ్చునని తమవర్గాలు అన్నాయి. పూర్తి స్వాతంత్ర్యంగల ఒక విశాల సంఘంగా ఈ రాజీసంఘం వ్యవహరించ గలదని ఒక ఆఫ్రికా ఆసియా ప్రతినిధి అన్నారు.

చిత్తూరుజిల్లా పి. ఎస్. పి. ఆర్గనైజర్ రాజీనామా

చిత్తూరు, అక్టోబరు 27

చిత్తూరుజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ ఆర్గనైజర్ శ్రీ బి స్వామి చెట్టిగారు ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యత్వానికి రాజీనామానిచ్చారు.

నెల్లూరులో హోటళ్ల మూసివేత

అమ్మకం పన్ను విధింపునకు నిరసనగా

నెల్లూరు, అక్టోబరు 31

అమ్మకంపన్ను విధింపుపట్ల నిరసనగా నేడిక్కడ కాఫీ, భోజన హోటళ్ళన్నీ మూసి వేశారు హోటళ్ళపై అమ్మకంపన్ను విధించడం అన్యాయమనీ, చాలా కష్టమైన పరిస్థితుల్లో ఈ పరిశ్రమ ఉందనీ తెలియజేస్తూ కరపత్రాలు పంచారు. హోటళ్ళ హర్తాళ్ జయప్రదంగా సాగింది.

దీపావళి అడ్వాన్సులు

నర్సారావుపేట, అక్టోబరు 27

నర్సారావుపేట మున్సిపల్ మేస్త్రీలు, జవాన్లు, ఉపాధ్యాయులు, గుమాస్తాలు వగైరాలకు దీపావళి అడ్వాన్సులు యివ్వలేదు. పబ్లిక్ హెల్త్ వర్కర్లకుమాత్రం యిచ్చారు

పాత దసరా, దీపావళిల బకాయీలుంటే అది పోగా యింకా వచ్చే మొత్తాన్ని యివ్వాలని ప్రభుత్వంవారిని కాళీదుల్లోవున్నా కూడా పైవారికి దీపావళి అడ్వాన్సులు యివ్వలేదు.

ఆల్జీరియా

(1 వ పేజీ తరువాయి)

పేస్తున్నారు అందుకల్లమాకు మిత్రులు అవసరం. వారుసోవియట్, చైనాల్లో వున్నారు.

భౌతిక సంబంధమైన, దౌత్య సంబంధమైన సహాయం ఈ రెండు మహారాజ్యాల నేతగారు అందుకల్ల అవసరంకొద్దీ నేను ఈ రాజ్యాలకు వెళ్ళాను. సోమలియం నిర్మించడంలో ఆ దేశాలు చెప్పుకొన్న అనుభవాలను కూడ మేము తెలుసుకొనగలిగాము.

మా పోరాటాన్ని రెండు దేశాల నాయకులు అర్థం చేసుకొన్నారు. తమ సహాయాన్ని అందజేయడానికి వారు యేమాత్రం వెనుకాడడం లేదు. ఆ సహాయం బహుకార్ధ సాధకమైంది. అయితే సహాయం యొక్క విశాలాన్నికి మాత్రం నేను పోటీపడుచూలేదు.

చైనా నుండి సహాయం తీసుకొన్నందు వల్ల ఆల్జీరియా, ట్యూనిషియా, మొరాక్కో దేశాలమధ్య వుండే సంబంధాల కెలాంటి యిబ్బందీలేదు ఏ దేశంనుండివచ్చే సహాయమైనా ఆల్జీరియా ప్రజలు స్వీకరించవలసిన అవసరముందని స్వాతంత్ర్యాన్ని కాంక్షించే ప్రతిదేశం అర్థం చేసుకొంటుంది. పశ్చిమ రాజ్యాల మారణాయుధాలకు బలియై పోవడంకంటే చైనావారి సహాయంతో మమ్ము మేము రక్షించుకోవడమే మేలని మేముభావిస్తున్నాం.

ఆల్జీరియా సమస్య పరిష్కారం కావడానికి ఆల్జీరియాను సోవియట్ యూనియన్ ఆచరణలో గుర్తించినందువల్ల ఎంతో దోహదకారి అయింది. ఆల్జీరియాపై ఫ్రాన్సుకు చట్టబద్ధమైన హక్కువున్నదనే వాదనను తిరస్కరించు నిరాకరిస్తుంది. ఆల్జీరియాలో శాంతి ఏర్పడుతుంది ఆల్జీరియా ప్రజలకు స్వాతంత్ర్యంపొందే హక్కువున్నదని సార్వజనీనమైన గుర్తింపు వచ్చినవాడు ఫ్రెంచి సామ్రాజ్యవాదులు పూర్తిగా ఓడిపోతారు"

భారత-పాక్ వాణిజ్య ఒడంబడిక అమలుజరుగుతున్న తీరును పరిశీలించడానికి భారత ప్రతినిధి వర్గమొకటి త్వరలోనే కరాచీ వెళ్ళబోతున్నది.

'రక్తకన్నీరు' నాగభూషణంగారి బృందంతో
సరికొత్త మహోజ్వల సాంఘిక నాటక ప్రదర్శనం
12-11-60 బందరు-మినర్వా 13-11-60 విజయవాడ-ఈశ్వర
14-11-60 అవనిగడ్డ - శ్రీ వెంకటేశ్వర టాకీసులో
రవి ఆర్టు థియేటర్సు (మద్రాసు) వారి
బికారి రాముడు
నాగభూషణం - కృష్ణమూర్తి - నీత - రేవతి - సావిత్రి - అన్నపూర్ణ - సత్యవతి
వివరములకు: రవి ఆర్టు థియేటర్సు. గోపాలరెడ్డిరోడ్డు. విజయవాడ-2.

రాష్ట్రావతరణ
చతుర్థ వార్షికోత్సవ సమయమున
మా అభిమానులందరకు
అభినందనలు
గ్రామ్స్: EVERGREEN
ఫోన్: 1111
జీప్ & ల్యాండ్ రోవర్
స్పేర్ పార్టులు ఎల్లప్పుడూ
దొరకును
రాజు మోటారు స్టోర్సు.
ప్రకాశంరోడ్, విజయవాడ-2

నవరణ

నవంబరు 1 వ తేదీ ప్రత్యేక సంచిక 7 వ పేజీ, మొదటి కాలంలో డోలేరా మూడో లైనులో 17598 వరకు అనుమాటలకు బదులు, 1,17,598 అని చదువుకోవాలి.

కిడ పేజీ ఆఖరు కాలం 6 లేరా మూడో లైనులో 4% పంచాయతీ సమితులకు, అనుటకు బదులు 40% పంచాయతీ సమితులకు అని చదువుకోవాలి. (వి. సం)

లాటరీ - గమనిక

కె సి ఛారిటీస్ ఫండు లాటరీ టిక్కెట్లు కొను ప్రతి ఒక్కరు ముఖ్యముగా గమనించవలసిన విషయమేమంటే చాలామంది లాటరీ ఏజెంట్లు కంపెనీ రూల్సుకు విరుద్ధముగా కంపెనీ ధరల కంటె తక్కువ ధరలకు టిక్కెట్లు బుక్కులు సప్లయి చేస్తామని చెప్పుచున్నారు మీరు వారి మాటలను వినకుండా కంపెనీ రూల్సును పాటించి కంపెనీ ధర ప్రకారముగ టిక్కెట్లు బుక్కులు కొనుట ఎందుకైనా చాలా మంచిది దయచేసి మీ రొకసారి కంపెనీ ఫారములో గల రూలు నెంబరు రెండు జాగ్రత్తగా గమనించండి కంపెనీ ధరప్రకారముగ మీకు నేను టిక్కెట్టు బుక్కులు సప్లయి చేయగలను ఒక్కొక్క బుక్కుకు 10 టిక్కెట్లుండును ఒక బుక్కుగానీ లేక ఒకటినుండి మూడు బుక్కులుగానీ బుక్కు ఒకటికి రు 12 లు చొప్పునను, నాల్గు బుక్కులుగానీ నాల్గు బ